# భాగ్యం

**-పి. గణపతిశాస్త్రి**

సాయంకాలం నాలుగు గంటల వేళ. ఆకాశంలో నాలుగు మూలల నల్ల నల్లని మబ్బు అలుముకున్నాయి. సన్నని వాన చినుకుల చిన్న జల్లు పడుతూంది.

"చాలా సేపటి నించి కని పెట్టుకుని కూర్చున్నాం, బాబూ! ఈవిడ మా ఆవిడ. కాస్త చెయ్యి చూడండి!"

నెమ్మదిగా అడిగాడు చలపతి. అతగాడు సిల్కు సూటుతో, రోల్డ్ గోల్డ్ ఫ్రేమ్ కళ్ళద్దాలతో చాలా ఆట్టహాసంగా ఉన్నాడు.

ఆ ఇద్దరిని ఎదురుగా ఉన్న సోఫా మీదికి ఎంతో మర్యాదగా ఆహ్వానించాడు గోపాలస్వామి. అతడు జ్యోతిషంలోనే కాక, పామిస్ట్రీలోను, న్యూమరాలజీలోను కూడా చాలా గట్టివాడన్న గొప్ప పేరు సంపాదించుకున్నాడు. ఎప్పుడు మద్రాసు వచ్చినా పేరు మోసిన హోటల్ మయూరాలోనే మకాం వేస్తాడు. చాలామంది సంపన్నులు అతనితో సంప్రతించడం కోసం పడిగాపులు పడి కూర్చుంటారు.

గోపాలస్వామిని చాలామంది స్వామి గారని పిలుస్తారు. తరుచుగా అతడు హైదరాబాదు, బెంగుళూరు వంటి పెద్ద పెద్ద నగరాలలోనే పర్యటిస్తుంటాడు. స్వామిది పసుపు పచ్చని శరీర ఛాయ. రవంత లావు. కొంచెం పొడుగు. నుదుటి మీద కుంకుమ బొట్టు. ఒత్తుగా పెరిగిన నల్లని గిరజాలు. వృత్తిలో బాగా పైకి వచ్చినందువల్ల కులాసా దిలాసాలు అతని చిరునవ్వులో కొట్టవచ్చినట్టు స్ఫురిస్తాయి. స్వామి వయస్సు ఇంచుమించు నలభై ఏళ్ళు.

"మీ దే ఊరండీ? ఏం కావాలి మీకు?"

ఆ దంపతుల కేసి చూసి నెమ్మదిగా అడిగాడు స్వామి, చిన్నగా నవ్వుతూ.

వైజాగ్‌లో తానొక పెద్ద బట్టల వ్యాపారి అయినట్టు, అంతవరకు సంతానం కలగనట్టు, తమ చేతులు ఒకసారి చూపించుకోవడానికే ప్రత్యేకించి పని కట్టుకుని ఆ హోటల్‌లో దిగినట్టు సంగ్రహంగా తమ సంగతి వివరించాడు చలపతి.

"మీ జాతక చక్రాలున్నాయా?" స్వామి ప్రశ్న.

"లేవండీ!"

ఉసూరుమని నిట్టూర్చాడు చలపతి.

"ఫరవాలేదు, లెండి. ముందు మీ చెయ్యి చూపించండి."

చలపతి స్వామికి తన చెయ్యి అందించి నెమ్మదిగా నసిగాడు.

"ఇంతకు ముందు గొప్ప పామిస్టు ఒకాయన నా చెయ్యి చూసి, ఎప్పటి కన్నా సంతానం కలిగి తీరుతుందని గట్టిగా భరోసా ఇచ్చాడు. కాని, మా ఆవిడ చెయ్యి చూసి, అలాటి అవకాశమే లేదు


**విజయ్** ఎన్నో కారణాల వలన అన్ని కాలాలకు అత్యుత్తమమైనది.

భారతదేశంలో తయారైన మొట్టమొదటి
ఆటోమేటిక్ ఇస్త్రీపెట్టె - ఇప్పటికీ
లక్షలాది ప్రజలకు ప్రీతిదాయకమైనది.

ముఖ్యమైన లక్షణాలు:


* డబుల్ క్రోమియం ప్లేటింగ్ - దీర్ఘ కాలపు మన్నికకు
* జపానీయ పద్ధతిలో రూపొందించబడినది.
* క్రమబద్ధంగా వేడిచేసే ఎలిమెంట్
* వేడినుండి, 'కరెంట్ నుండి సంపూర్తిగా మీ చేతిని రక్షించే హాండిల్
* సులభంగా చూడటానికి వీలైన డయల్
* శ్రేష్ఠమైన థర్మోస్టాట్ - సరైన వేడిని ఇవ్వటానికి
* ఏమాత్రం వేడి నష్టమవకుండా ఉండటానికి - ప్లాస్టిక్ పాదాలు

విజయ్ తయారుచేసే ఇతర మోడల్స్:
ఆటోమేటిక్ - VA74 మరియు VA76
ఆటోమేటిక్ కానివి - VNA75, VNA76, VNA77

విజయ్ - అన్ని ముఖ్యమైన ఎలక్ట్రికల్ వస్తువులను
విక్రయించే షాపులలో లభ్యమవుతుంది.

అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజెన్సీస్,
ఎ.ఎమ్.ఎ. హౌస్, షాపూర్ బాగ్,
5-9-88/1, ఎ & బి ఛాపెల్ రోడ్,
హైదరాబాద్-500 001.

Vijay® విజయ్ - కుటుంబమునకొక మిత్రుడు.




Criterion AMA 3357 TE

పామ్మన్నాడు! కాని, ఆ తరవాత ఇంకొక పామిస్టు ఆవిడ చెయ్యి చూసి, 'చెప్పలేం? సంతానం కలిగితే కలగవచ్చు' నంటూ పెళ్ళు నమిలాడు. అప్పటి నుంచి మా కొకపారి చెయ్యి చూపించాలని మా ఆవిడ మంకు పట్టు పట్టి, నా కాళ్ళ కింద నిప్పులు పోస్తూంది! ఎంత డబ్బుంటే మాత్రం ఏం లాభం, బాబూ, నట్టింట పారాడే పసిపాప లేకపోయాక!"

దిగులుగా మూలిగాడు చలపతి.

స్వామి తన పెద్ద భూతద్దంతో అతని హస్తరేఖలన్నీ జాగ్రత్తగా పరీక్షించాడు. ఆ పైన చలపతి ఊరు, పూర్తి పేరు, పుట్టిన తేది మొదలయిన వివరాలు కొన్ని అడిగి తన నోటుబుక్కులో వ్రాసుకున్నాడు. ఆపైన అతని భార్య పుట్టిన తేది, ఊరు కనుక్కున్నాడు.

"ఆవిడ పేరు?"

"మందార" అన్నాడు చలపతి.

"చాలా చక్కని పేరే!" అంటూ స్వామి మృదువుగా మందార చెయ్యి అంది పుచ్చుకుని నిశితంగా పరిశీలన ప్రారంభించాడు. ఆ పైన తల కొంచెం పైకెత్తి ఆ దంపతుల తారతమ్యం తోటుగా పసి కట్టాడు.

చలపతి రూపు రేఖలను బట్టి, ముఖ వైఖరిని బట్టి చూస్తే మందార అచ్చంగా కాకి ముక్కున దొండపండు లాగున్నదని లోలోపల ఏవగించుకున్నాడు స్వామి. బొద్దు మీసాలతో, బూకటేల్లిన బుగ్గలతో, నల్లగా, తుమ్మ మొద్దులా ఉన్నాడు చలపతి. అతని కించుమించుగా ముప్ఫయి ఏళ్ళు నిండి ఉంటాయి. అంతే. అయినా, అతని నోట కట్టుడు పళ్ళు తళతళ లాడాయి!

'ఇంతటి చిన్న వయస్సులోనే ఆ కట్టుడు పళ్ళేమిటో! ఇలాంటి బొంత కాకికి హంస లాంటి ఈ అందగత్తె ఎలా భార్య అయిందో? అంతా జాతకాల మహిమ!' అనుకుంటూ ఎంతయినా ఆశ్చర్యపడ్డాడు స్వామి.

ఇక చలపతి సరసనే సోఫాల మీద ఓరగా ఒరిగిన మందార అతనికి అప్పుడే విచ్చుకున్న మందారంలా కనిపించింది. ఎర్రని ఎరుపుతో, ముత్యాల వంటి పలువరసతో, మున్నేట బంగారు హారంతో, మూడు జతల వంకీ గాజులతో, రవ్వల దుద్దులతో, చక్కని కను ముక్కు తీరుతో ఆమె అచ్చంగా అచ్చరలాగే ఉన్న దనుకుని ఎంతయినా మురిసి పోయాడు స్వామి.

ఆ పైన ఆమె అడకువ, చిరు సిగ్గుతో మేళవించిన ఒద్దిక స్వామి కెంతో ముచ్చట కలిగించాయి. 'అంద చందాలు, ఆస్తి పాస్తులు ఉండగానే సరా? తగినంత ఒద్దిక ఉన్నప్పుడే అవి రాణిస్తాయి!' అనుకుని, అంతర్యంలో మందార నెంతో మెచ్చుకున్నాడు స్వామి.

ఆ గదిలో అడుగు పెట్టి సోఫా మీద కూర్చున్న తరవాత తన సోగ కళ్ళు రెండు మరి పైకెత్తనేలేదు మందార. అంతేకాదు, ఆమె తన చెయ్యి స్వామి కందించడానికే ఎంతో సిగ్గుపడింది. కష్టం మీద ముందుగా మునివేళ్ళు మాత్రమే అందించ గలిగింది. అంతే. దానికి కూడా సిగ్గుతో చిమిడి పోతూ సుతారంగా అటు, ఇటు ఒదిగింది. ఆ సమయంలో ఆమె చెవుల రింగులు రెండు అటు, ఇటు కదులుతూ ఉయ్యాల లూగాయి.

స్వామి ఆమె చేతులు రెండు ఏకాగ్ర దృష్టితో పరిశీలించాడు.

"మందారగా రిటీవల హిస్టీరియాతో బాధ పడుతున్నట్టున్నారే!"

"అవునండీ. ఆ లక్షణాలన్నీ ఇటీవలే బాగా ఎక్కువయ్యాయి. ఇంత అత్యద్భుతంగా ఎలాగ చెప్పగలిగారండీ! మరి సంతానం కలగదేమో అన్న ఆందోళన వల్లనే ఆమె శరీరంలో ఆ రోగం ప్రారంభమయిందని నా అంచనా—అంతే."

నిలువునా నిర్ఘాంత పడ్డాడు చలపతి.

"మీ కిద్దరికి వివాహ మయి సుమారుగా అయిదేళ్ళయింది. అవునా?" అడిగాడు స్వామి. చలపతి తిరిగి విస్తు పోయాడు.

"అవును! మీ రన్నట్టు సుమారు అయిదేళ్ళే అయింది!"

అంగీకరించాడు చలపతి. అంతలోనే తిరిగి అందుకున్నాడు స్వామి.

"మీరు చెప్పిన ఆ రెండో పామిస్టు ఎవరో కాని, చాలా గట్టివాడే! మొత్తం మీద మందారగారి చేతిలో సంతానం కలిగే సూచన లేకపోలేదు!"

రవంత ధైర్యం కలిగించాడు.

"అయితే, సంతానం కలిగేది, లేనిది ఖచ్చితంగా నిశ్చయించి చెప్పలేరా?" నిక్కచ్చిగా అడిగాడు చలపతి.

"చెప్పలేకేం? తప్పకుండా నిశ్చయంగా చెప్పవచ్చు. అయితే, దానికి ముందుగా మీ ఇద్దరి బొటనవేళ్ళ ముద్రలు తీసుకుని, వాటిని బట్టి మీ పూర్తి జాతకాలు వెయ్యాలి. అవి చూసిన తరవాత తప్పకుండా పందెం వేసి చెప్ప వచ్చు."

మరింతగా ధైర్యం కలిగించాడు స్వామి. ఆ పైన నెమ్మదిగా నసిగాడు. "అయితే, దీని కింకో రెండు నూట పదార్లు ఖర్చవుతాయి మరి!"

"అయితేనేం, బాబూ! తప్పకుండా


రేజర్‌వల్ల కలిగే చర్మగాట్లు, సరిగా తెగని రోమ మోదువల్ల అవమానం భరించండి లేక...



# ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడి చర్మాన్ని పట్టులా కోమలంగా ఉంచుకోండి



క్షౌరమా?—అది కేవలం పురుషుల కోసం! క్షౌరం వల్ల చర్మం మీద గంట్లు పడటమే కాకుండా రోమములు దట్టంగా దుబ్బులా తిరిగి పెరుగుతాయి. ఎంత ఘోరం! దానికి బదులు కోమలాంగుల సుకుమారమైన పద్ధతిలో రోమములను క్రీముతో తీసివేయండి. మృదువైన ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్‌ను రాయండి. కొంత సేపు ఆగండి, తరువాత దానిని అనవసరమైన రోమములతో సహా తుడిచి వేయండి. అది చర్మం అడుగున పని చేసి చర్మాన్ని వారాల తరబడి పట్టువలె—నున్నగా ఉంచుతుంది. ఎంత లావణ్యమైన పద్ధతి! మీ లాగానే!! కనుక క్షౌరాన్ని మానండి. ఎన్ ఫ్రెంచ్ హెయిర్ రిమూవర్ వాడండి.




**ఎన్ ఫ్రెంచ్** హెయిర్ రిమూవర్
అనవసరమైన రోమముల నుండి విముక్తికి వాంఛనీయమైన క్రీమ్
రెండు సైజులలో లభించును 40 గ్రా. & 75 గ్రా.

Licensed user of TM : Geoffrey Manners & Co. Ltd.
126 HR 242 Tel

మా జాతకాలు వేయించుకుంటాము!" చలపతి ఉత్సాహంగా అన్నాడు.

"పక్క గదిలో ఇంకా కొందరు కాచుకుని కూర్చున్నారు మరి. మీ రింక వెళ్ళవచ్చు. భయం లేదు లెండి. మందార గారి చేతిలో సంతానం కలిగే సూచన లేకపోలేదు లెండి."

"మీ రన్న మాట నిజమయి సంతానమే కలిగితే, వెయ్యిన్నూట పదార్లు సమర్పించుకుంటాము. మా ఇద్దరి చేతులు చూసి నందుకు ప్రస్తుతానికి జంట నూటపదార్లు స్వీకరించండి!" చలపతి తన కోటు జేబులోనించి ఆ మొత్తం తీసి ఎదురుగా ఉన్న బల్ల మీద పెట్టాడు. స్వామి ఆ సొమ్మంతా తన మంచం కింద పెట్టెలో దాచుకున్నాడు. అంతలోనే చలపతి అందుకున్నాడు.

"ఇప్పుడే బయలుదేరి నేనొక అర్జెంటు పని మీద బెంగుళూరు వెడుతున్నాను, బాబూ! మళ్ళీ ఎల్లుండికి ఇక్కడ వాలి పోతాను. అంతవరకు మందార ఇక్కడే ఉండిపోతుంది. తిరిగి రాగానే మా ఇద్దరి జాతకాలు వేయించుకుంటాము. సెలవు దయచేయించండి."

"శుభం! వెళ్ళిరండి!" అంటూ వీడ్కొన్నాడు స్వామి. మందారకూడా ఎంతో వినయంతో స్వామి దగ్గిర సెలవు తీసుకుని నమస్కరించి చలపతి వెంట వెళ్ళి పోయింది.

ఆ పైన స్వామి అదే పనిగా అయిదారుగురి జాతకాలు, చేతులు చూసి బాగా అలిసి పోయాడు. అప్పటి కప్పుడే రాత్రి తొమ్మిది దాటి పోయింది. అందుచేత త్వరగా వెళ్ళి భోజనం ముగించుకుని, కాస్త విశ్రమించాలని మంచం మీద మేను వాల్చాడు.

అంతలోనే అతని గది, తలుపు ఎవరో తట్టారు. లేచి వెళ్ళి తలుపు తీశాడు. మందార! ఆమె లోపలికి వస్తూ నెమ్మదిగా తలుపు గడియ పెట్టి, ఉసూరుమంటూ స్వామి కెదురుగా, కుర్చీలో కూలబడింది. ఎలక్ట్రిక్ లైటు వెలుగులో ఆమె మరింత అందంగా కనబడింది. మందార కేసి చూస్తూనే స్వామి నిలువునా విస్తుపోయాడు.

"ఏమి టిలాగ వచ్చారు, మందార గారూ! మీ వారు బెంగుళూరు వెళ్ళారా?" కంగారు పడుతూ అడిగాడు.

"వెళ్ళారండీ. మరేం లేదు. కాస్త రహస్యంగా మిమ్మల్ని ఒక ముఖ్యమయిన సంగతి అడగాలని వచ్చాను."

మందార గొంతు తడబడింది. ఆమె కళ్ళలో నీరు నిండింది.

"దానికేం? అడగండి!" అంటూ ఆమె కేసి ఎంతో ఆత్రంగా చూశాడు స్వామి.



"ఏమీ లేదు. నా కింక సంతానం కలగదని నిరాశ చేసుకున్నారు మా వారు. వెంటనే విడాకు లిచ్చి రెండో పెళ్ళి చేసుకోవాలని కూడ తొందరపడుతున్నారు. ఏదో సంబంధం చూడాలనే అంత తొందరగా బెంగుళూరు వెళ్ళారు. నా చేతిలోగాని అలాంటి విడాకుల అవయోగ మేమన్నా ఉందా? శ్రమ అనుకోక కాస్త చూసి చెప్పండి."

తన కుడి చెయ్యి స్వామి కందించింది మందార. కన్నీరు ఆమె చెక్కిళ్ళ మీద నెమ్మదిగా దిగజారింది. ఆ ధోరణి అంతా చాలా వరకు హిస్టీరియా లక్షణమే అయి ఉండవచ్చునని ఆలోచించాడు స్వామి. అందుచేత ఆమె నెలాగో అలాగ ఓదార్చి, త్వరగా అక్కడినించి పంపించి వెయ్యాలని నిశ్చయించుకున్నాడు. నెమ్మదిగా నచ్చ చెప్పాడు.

"కంగారుపడి అనవసరంగా కాళ్ళు చేతులు విరగదొక్కుకోకండి, మందారగారూ! నే నసలు ఆ విడాకుల దృష్టితో మీ చెయ్యి చూడనేలేదు. సంతానం కోసమే చూశాను. అంతే. ఆ సూచన మీ చేతిలో చూచాయగా కనిపించింది. కావలిస్తే రేపు మళ్ళీ ఇంకోసారి చూస్తాను లెండి. భయం లేదు. సంతానం కలుగుతుంది లెండి. కంగారు పడకండి ..."

అంతలోనే ఆమె మరి ఉండబట్టలేక తటాలున లేచి అతని మంచం మీదికి వెళ్ళి గుండెమీద వాలిపోయి బుడి బుడి బుడి దీర్ఘా లారంభించింది.

"కాదండీ! విడాకు లివ్వాలని ఆయన అప్పుడే నిశ్చయించేశారండీ! ఆయనే

గనక విడాకులిస్తే నా కింక దిక్కూ, మొక్కూ ఎవ్వరూ లేరండీ! నా బతుకంతా ఒక్కసారిగా వట్టేట్లో కలిసిపోతుందండీ!''

మందార కుమిలి కుమిలి ఏడ్చింది. స్వామికి అది అంతా విచిత్రమయిన స్వప్నంలా తోచింది. ''భయం లేదులెండి. తొందరపడి విడాకు లివ్వవద్దని చలపతి గారితో చెబుతానులెండి!'' అంటూ ఓదారుస్తూ ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చోబెట్టాలని శాయశక్తులా ప్రయత్నించాడు. కాని, ఆమె మరింత గాటంగా అతనిని వాటేసుకుని పరుపు మీద వాలిపోయి కుమిలి కుమిలి విలపించింది. అయినా, స్వామి ఆమెను ఓదార్చాలనుకున్నాడు. కాని, మందార బిగి కౌగిలి మైకంలో అతని కింక ఊపిరి తిరగలేదు! మరికొన్ని నిమిషాలలోనే వారిద్దరు ఒండొరుల గాఢాలింగనాలలో మైమరిచి నిద్రించారు.

ఆ నిద్ర మగతలో 'నా వల్ల నయినా సంతానం కలగాలనే కాబోలు, మందార గారిలో ఈ మథన అంతాను!' అని అనుకుని ఆమె మీద మరింతగా జాలి పడ్డాడు స్వామి. ఆ సానుభూతితో క్రమంగా అతని కింక ఒంటిమీద స్పృహే నడలిపోయింది!

ఆ పైన అర్ధరాత్రి దాటిన తరవాత మందార సరసన కనుపించలేదు. ఎవ్వరి కంట పడకుండా చాటుమాటుగా తన గదిలోకి వెళ్ళిపోయి ఉంటుందని ఊహించుకున్నాడు స్వామి. బాగా వెలుగు వచ్చిన తరవాత బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ లేచి, త్వరగా స్నానాదికం ముగించుకున్నాడు.

యథాలాభంగా మంచం కింద దాచుకున్న తన పెట్టె వైపు చూశాడు. అది అక్కడ కనుపించలేదు! కంగారుగా నాలుగు మూలల వెదికాడు. ఎక్కడా దాని జాడ కానరాలేదు! సుమారు అయిదువేల రూపాయల సొమ్ము దాచుకున్న పెట్టె అది. ఏమయిపోయింది? గత రాత్రి విశ్రమించే ముందు చూసుకుంటే అది అక్కడే కనిపించిందే మరి! ఇంతలోనే ఏమయిపోయింది?

వెంటనే వెళ్ళి ఆ సంగతి మందార చెవిని వేద్దామని తొందరగా ఆమె గది కేసి వెళ్ళాడు స్వామి. దానికి గట్టిగా తాళం బిగించి ఉంది! ''ఆ దంపతులిద్దరు ఎక్కడికి వెళ్ళా''రని పక్కనే కనిపించిన సర్వర్‌ని పిలిచి అడిగాడు. ''వారిద్దరు గత రాత్రి మూడు గంటలకే ఆ గది ఖాళీచేసి వెళ్ళిపోయా''రని చెప్పి అతగాడు తొందరగా అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.

నిలువునా నిర్ఘాంతపడ్డాడు స్వామి. జాతకాల వంక పెట్టి వాళ్ళిద్దరు అంతటి కపట నాటకం నడిపించి, ఆ విధంగా తన సొమ్మంతా కాజేశారని అతని కప్పటికి గట్టి నిశ్చయం కలిగింది. మరి ఒక్క క్షణమయినా ఆలస్యం చెయ్యకుండా వెంటనే వెళ్ళి పోలీసు రిపోర్టిచ్చి దొంగ దంపతుల అంతేమిటో కనుక్కుని తీరాలని పిడికిలి బిగించి గట్టిగా నిశ్చయించుకున్నాడు స్వామి. ఆ వ్యవహారంలో పెద్ద పెద్ద అధికారు లెందరో తన కన్ని విధాలా సాయపడగలరని కూడా అంచనా వేసుకున్నాడు.

కాని, అంతలోనే ఆ ఆలోచన వల్ల మొదటికే మోసం రాగలదని అతని కనిపించింది. ఆ కేసు రహస్యాలన్నీ విన్న వాళ్ళు తన కేసి చూసి విరగబడి నవ్వరూ! ఆమాత్రం ముందుగా ఊహించుకోలేని వాడివి నువ్వేం జ్యోతిష్కుడ వయ్యా! అంటూ వేళాకోళం పట్టించి వెక్కిరించరూ? ఆ పైన ఇంకెవ్వరయినా జోస్యానికని తన దరి చేరికయినా వస్తారా? ఇంక తన బతుకంతా నవ్వుల పాలయిపోదూ?

అందుచేత అతి రహస్యంగా ఆ దంపతుల ఆచూకీ అంతా పట్టుకుని పెద్ద పెద్ద అధికారుల ద్వారా వాళ్ళ దగ్గర నించి తన సొమ్మంతా రాబట్టుకోవాలని నిశ్చయించుకొన్నాడు స్వామి. ఆ హొటల్ రిసెప్షనిస్టు అతని కెంతో తెలిసినవాడే. అందుచేత త్వరగా అతని దగ్గరికి వెళ్ళిపోయాడు స్వామి. అతడెంతో మర్యాదచేసి అతనిని తన సరసనే కూర్చోబెట్టుకున్నాడు. స్వామినిఆ దంపతుల చిరునామాలతోబాటు వివరా లడిగాడు.

ఆ రిసెప్షనిస్టు రవంత వేళాకోళంగా నవ్వాడు.

''బాబూ! ఒక్క మాట చెబుతాను, వినండి! జులాయివా ళ్ళెందరో అందమయిన అమ్మాయిల్ని వెంటబెట్టుకుని భార్యాభర్తల మంటూ ఈ హొటల్‌లో దిగుతూంటారు! ఏవేవో దొంగ అడ్రసు లిస్తారు. కొన్నాళ్ళుండి వెళ్ళిపోతారు. మీరు చెప్పిన వాళ్ళు ఇంతకు ముందు ఎప్పుడూ ఇక్కడికి వచ్చినట్టు గుర్తులేదు. ఇక ముందు ఎప్పుడయినా వస్తారో రారో అంతకన్నా తెలియదు. కావలిస్తే వాళ్ళ చిరునామా లిస్తాను, తీసుకోండి. దానికేం? ఇంతకీ ఎందు కిలాగ వాళ్ళ సంగతి తరచి తరచి అడుగుతున్నారు?''

వాళ్ళిద్దరు తనచేత జాతకాలు వ్రాయించుకుంటూ మన్నారని చెప్పి తప్పించుకుని తిన్నగా తన గదిలోకి వెళ్ళిపోయాడు స్వామి. అప్పటికి అతనికి మరింతగా కనువిప్పు, దానిని మించిన ఆశ్చర్యం కలిగాయి.

'అవును! వాళ్ళిద్దరు అసలు భార్యాభర్తలే కారేమో! ఎవరో చవకబారు సినీ మనిషిని వెంటబెట్టుకుని వచ్చి ఆ చలపతిగాడు అలాగ గొప్ప గొల్ల కలాపం కట్టించాడేమో! చవకబారేమిటి? ఆ మందార చాలా ఘటికురాలే! లేకపోతే బుడి బుడి దీర్ఘాలు తీస్తూ అంతటి విడ్డూర మయిన భామా కలాపం నడిపించ గలదా! ఆహా! ఎంతటి నెరజాణ!'

అలా ఆలోచిస్తూంటే అతనికి ఆ సమయంలో తన జాతక ఫలితం గుర్తు వచ్చింది. ఆ తరుణంలో తన కొక స్త్రీ రత్నం లభించగలదని, అందువల్ల కొంత సొమ్ము దుబారా కాగలదని స్వామి అంతకు మునుపే అంచనా వేసుకున్నాడు.

ఇంచుమించుగా అంతా సరిగా అలాగే జరిగింది. కాని, అంతటి ఘోరం జరుగుతుం దనుకోలేదు!

'అవును! అనేక కారణాలవల్ల జోస్యం ఫలితా లొక్కొక్కప్పుడు ఇంచుమించుగా జరుగుతూంటాయి. ఒక్కొక్కప్పుడు తారుమారు రవడం కూడా కద్దు. జ్యోతిషానికి ఆ సరస్వతీ శాపం ఉండనే ఉంది కదా! ఇంతలోనే కొంప మునిగిం దేమిటి? ఈ మాత్రం సొమ్ము త్వరలోనే తిరిగి సంపాదించుకోలేక పోతానా?'

అలా సమాధానపడిన తరవాత స్వామి కింక ఒక్క క్షణం కూడా ఆ హొటల్లో ఉండ బుద్ధి పుట్టలేదు. తన చేతి బాగ్‌లో దాచుకున్న సొమ్ముతో ఆ హొటల్ బిల్లంతా చెల్లించివేసి, ఆ సాయంకాలమే బయలుదేరి హైదరాబాద్ వెళ్ళిపోయాడు. *



'స్నేహబాల' పిల్లల సచిత్ర మాసపత్రిక తొలిసారిగా పిల్లల కోసం అందాల పోటీ నిర్వహించింది. బాలరాజుగా కందిమల్ల విజయేంద్ర, బాలరాణిగా కందిమల్ల హిమబిందు ఎన్నికయ్యారు (చిలకలూరిపేట). ఆగస్టు 22 న మద్రాసు పామ్‌గ్రోవ్ హొటల్లో బహుమతి ప్రదానోత్సవ సభ జరిగింది. విజేతలకు శ్రీ శోభన్ బాబు, కుమారి రాజశ్రీ 'స్నేహబాల' తరఫున కిరీటాలను అందజేసి సన్మానించారు.